మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు మనోజ్‌కుమార్

వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదు

బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు మనోజ్‌కుమార్

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 7 : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగిన ప్రతిపక్ష పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని బీఆర్ఎస్‌వై పట్టణాధ్యక్షుడు సుంకపాక మనోజ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న పార్టీ నాయకులు ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శల దాడులు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ కోణంలో విమర్శలు స్వీకరించాల్సింది పోయి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తమ నాయకులపై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ మంత్రిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ నాయకులు ఎవరు వచ్చిన వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. అనంతరం కత్తెర వరుణ్, జక్కుల యాదగిరి మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్న తమకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం బావ్యంకాదన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న దౌర్భాగ్యకరమైన వ్యాఖ్యలు ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుందని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిరిగిరి మురళి, పాటి కుమార్‌రాజు, మునీర్, సిఖిందర్, కంచర్ల రవిగౌడ్, పంగ మధు, ఇమ్రాన్, తదితరులున్నారు.

తోట ఆగన్నపై విమర్శలు సరికాదు

మాట్లాడుతున్న నాయకులు

ముస్తాబాద్, డిసెంబర్ 7 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్నపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎం మనోహర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏ నర్సింహారెడ్డి అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్‌పై పోటీచేయగా, ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని జీర్ణించుకొక కేకే మహేందర్ రెడ్డి తన అనుచరులతో తోట ఆగయ్య, కేటీఆర్‌పై అసభ్య పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేపిస్తున్నట్లు వారు ఆరోపించారు. మల్లోక్కసారి ఆగన్నపై గాని, సిరిసిల్ల అభివృద్ధి ప్రధాత రామన్నపై గాని చిల్లరగా మాట్లాడిస్తే నీ విజ్ఞతలేని నాయకులను వదిలిపెట్టమని హెచ్చరించారు. పార్టీ సీనియర్ నాయకులు గూడూరి భరత్, ముక్క మల్లయ్య, విద్యార్థి మండల అధ్యక్షుడు నవాజ్, కోడె శ్రీనివాస్, జహంగీర్, దిలీప్, భరత్, మల్లా రెడ్డి, గుణశేఖర్ పాల్గొన్నారు.

బోయినపల్లిలో మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు

బోయినపల్లి, డిసెంబర్ 7: బోయినపల్లి మండల కేంద్రంలో శనివారం మాజీ ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన గ్రీన్ ఇండియ సృష్టికర్త మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ జన్మదినం సందర్భంగా కొదురుపాకలో, బోయినపల్లిలో మొక్కలు నాటి కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా వ్యవస్థాపకుడు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ ఆయురారోగ్యంగా ఉండి గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, మాజీ సర్పంచ్ చిందం రమేశ్, బీఆర్ఎస్ నాయకులు అనుముల భాస్కర్, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాసరెడ్డి, ఐరెడ్డి మల్లారెడ్డి, మల్లేశం, రవి ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All

కావలెను

★ వాటర్ ప్లాంట్‌లో వాటర్ సప్లయ్ చేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మరియు హెల్పర్స్ కావలెను. భోజనం మరియు రూం+చసతి కలదు. మరిన్ని వివరాలకు సంప్ర॥ కిరణ్ వాటర్ ప్లాంట్ భగత్‌నగర్, కరీంనగర్. సెల్: 6262229222
NTK-335556

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

ఆటో యజమానులపై రేవంత్ వైఖరి నశించాలి

- ఆదర్శ ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు ఇబాదుల్లాఖాన్
- ఆటోల బంద్ విజయవంతం

కలెక్టరేట్: మాట్లాడుతున్న నాయకుడు రమణ

గంభీరావుపేట, డిసెంబర్ 7 : ఆటో యజమానులపై రేవంత్‌రెడ్డి వైఖరి నశించాలని ఆదర్శ ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు ఇబాదుల్లాఖాన్ అన్నారు. మండలకేంద్రంలోని రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర్వహించిన ఆటో బందులో మండల యజమానులు పాల్గొన్నారు. స్థానిక తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద తమ ఆటోలతో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పెద్దమ్మ స్టేజీ వద్దకు ర్యాలీగా తరలివెళ్లి సిరిసిల్ల–కామారెడ్డి ప్రధాన రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఆటో యజమానులు, డైవర్లు రోడ్డుపై భోజనం చేస్తూ తమ నిరసన తెలిపారు. జిల్లా జేఏసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల ఆటో యూనియన్ సభ్యులు మహేశ్, శ్రీను, రాజు, ముజాయిద్, శంకర్, అల్లె శ్రీనివాస్, బాలబూదయ్య, సత్య నారాయణ, రాజయ్య, షబ్బీర్, కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 7 : మండలపరిధిలోని గ్రామాల్లోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలు నిలిపేసి, నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ర్యాలీ తీసి, తహసీల్దార్‌కు విపతిపత్రం అందజేశారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఆటోల బంద్ విజయవంతమైంది. ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఆటో యజమానులు, డైవర్లు రోడ్డుపై భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

కోనరావుపేట, డిసెంబర్ 7: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆటో కార్మికులు అప్పుల పాలవుతున్నారని ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు వీరమల్ల బాపురెడ్డి అన్నారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టిడించి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు తిరుపతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఆయా గ్రామాల ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌ను అడ్డుకున్న ఆటో కార్మికులు ..

మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ఆటో కార్మికులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను అడ్డుకున్నారు. నిజామాబాద్‌లో జరిగిన మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి వస్తున్న ఆయనను నిజామాబాద్ కమాన్ వద్ద అడ్డుకున్నారు. కార్మికులు తమ డిమాండ్లకు సంబంధించి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆటో కార్మికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కోనరావుపేటలో..

ముస్తాబాద్ : తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చేందుకు ర్యాలీగా వెళ్తున్న ఆటో డ్రైవర్లు

కలెక్టరేట్, డిసెంబర్ 7: ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆటో కార్మికు లందరూ ఆటోలను బంద్ చేసి, పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. వారికి మద్దతుగా నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేకుంటే రానున్న రోజుల్లో ఆటో ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి, డిసెంబర్7: బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, బాధ్యతా రహితంగా మాట్లాడిన శంకర్‌కు ఎమ్మెల్యేగా కొనసాగే అర్హత లేదని, ఆయనపై అనర్హత వేటు వేయాలని పద్మనాయక వెల్మ సంక్షేమ సంఘం చందుర్తి మండల శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో షాడ్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జలగం కిషన్ రావు, పెగేర్ల రమేశ్ రావు మాట్లాడుతూ.. శంకర్ వాడిన భాష వల్ల వెలమ సామాజిక వర్గానికి చెందిన తమ మనోభావాలు దెబ్బతిన్నాయని, ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే కేవలం తమ కులాన్ని అవమానించినట్టుగా భావించడం లేదని, ఇది తాను చేసిన ప్రమాణాన్ని అవమానించినట్టేనని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తికి చట్టసభల్లో ఉండే అర్హత లేదని, ఆయనను వెంటనే ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, మాజీ ఎంపీటీసీ రమేశ్‌రావు, గండ్ర లక్ష్మణ్ రావు, కమలాకర్ రావు, మండల పద్మనాయక వెలమ సంఘ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి

పాఠశాలకు తాళం వేసి రోడ్డుపై ధర్నా చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు

రోడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

గంభీరావుపేట, డిసెంబర్ 7 : మండలంలోని దేశాయిపేట మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలంటూ శనివారం విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి పాఠశాలకు తాళం వేసి, ధర్నా చేశారు. పాఠశాలలో ఒకటి నుంచి ఏడో తరగతి వరకు ఉందని, కానీ, ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. అందులో ఒక ఉపాధ్యాయుడిని కోళ్లమద్ది పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపిస్తున్నారని, మిగతా ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలను నడిపిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉపాధ్యాయుల కొరత తీర్చాలంటూ డిమాండ్ చేశారు. విద్యా శాఖ నిబంధనల మేరకు.. పాఠశాలలో పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించినప్పుడే తమ పిల్లలను బడికి పంపిస్తామని, ప్రభుత్వానికి తల్లిదండ్రులు సవాలు చేస్తూ పిల్లలను బడి నుంచి ఇంటికి తీసుకెళ్లారు.

బిల్లులపై గొంతు వినిపించండి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 7: పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో తమ సమస్యలను దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలని మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌లో పలు పార్టీల నేతలకు వినతిపత్రాలు అందించారు. శనివారం హైదరాబాద్‌లో సీపీఐ ఫ్లోర్ లీడర్ సాంబశివరావు, ఎంఐఎం నుంచి జల్పేకర్ అలీ, బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని కలిసివినతి పత్రాలు అందించారు. తాజీ మాజీ సర్పంచ్‌ల సంఘం జిలా అధ్యక్షుడు అక్కెనపల్లి కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, గౌరవ సలహాదారులు చాకలి రమేశ్, బొజ్జం మల్లేశం, గంగాధర్, మల్యాల దేవయ్య, గున్నాల లక్ష్మణ్, నర్సయ్య, మహేందర్, సుమతి, ఎల్లం ఉన్నారు.

నేతన్నలకు త్వరలో ఉపాధి : విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : సిరిసిల్ల నేతన్నలకు ఉపాధి కల్పించేందుకు త్వరలో ఆర్డర్లు ఇస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం టెస్కో శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని ఆసాములు, యజమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేతన్నల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. సంవత్సర కాలంలో ఆర్థిక ఇబ్బందులన్నప్పటికి, సంక్షేమం, అభివృద్ధి సమకాలికంగా భావిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగించారని చెప్పారు.

ట్రాన్స్‌జెండర్ల పెట్రోల్ బంక్‌ను ప్రారంభం..

రెండవ బైపాస్‌రోడ్డులో ట్రాన్స్‌జెండర్ల కోసం మెడికల్ కళాశాల ఎదురుగా రూ. 4.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లకు స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ భిమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ పోలీస్ వ్యవస్థ రోల్‌మోడల్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 7: నేరాలు అరికట్టడంలో తెలంగాణ పోలీస్ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్‌డే వేడు కలకు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పాల్గొని, మాట్లా డారు. విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వివిధశాఖల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. సీఐ కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తదితరలున్నారు.

రైతుల శ్రేయస్సు కోసం పాటుపడాలి

కోనరావుపేట, డిసెంబర్ 7: రైతుల శ్రేయస్సు కోసం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నిజామాబాద్ గ్రామం లో మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకర ణ కార్యక్రమం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుద్దాల గ్రామానికి చెందిన కచ్చకాయల ఎల్లయ్య, నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి ప్రభాకర్‌గౌడ్ వైస్ చైర్మన్‌తో పాటు మరో 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. రైతులకు రుణమాఫీ కానీ వారి వివరాలను దగ్గర ఉండి రుణమాఫీ జరిగేలా చూస్తానని చెప్పారు. ఇక్కడ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాశ్, తహసీ ల్దార్ విజయప్రకాష్‌రావు, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ నాగుల సత్యనారా య ణ, కిసాన్ సెల్ అధ్యక్షుడు జగన్‌రెడ్డి, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

మెరుగైన వైద్యం.. సర్కారు లక్ష్యం

చందుర్తి, డిసెంబర్ 7 : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ. కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేశ్వ ర్, జిల్లా వైద్యాధికారి వసంత రావు, మండల వైద్యాధికారి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

నేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి మద్దతు

వేములవాడ రూరల్: నేత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి మద్దతు అందజేస్తున్నదని ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పే ర్కొన్నారు. శనివారం పట్టణంలోని మార్కెయార్డ్ లో రూ.50 కోట్లతో మంజూరైన యారన్ డిపోను కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. జౌళిశాఖ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ రావు, ఏడీ సాగర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో జీవాలు మృతి

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 7: గుండారంలో విద్యుత్ ఇన్సాలేటర్ ఫెయిలై ఆకస్మాత్తుగా పశువుల పాకను ఆనుకొని ఉన్న జాలికి షాక్ తగలడంతో అందులోని ఆరు జీవాలు మృతి చెందాయి. శనివారం బాధిత గొర్రెల కాపరి మూడావత్ భీంసింగ్ అందించిన వివరాలిలా ఉన్నాయి.. అదే గ్రామంలోని గుడిసె మల్లయ్యతో కలిసి మేకలు, గొర్రెలు కొనుగోలు చేయగా, వాటిని భీంసింగ్ భాగస్వామ్యంలో అడవికి తీసుకెళ్తూ తన పశువుల పాకలో పెంచుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి కరెంట్ ఇన్సాలేటర్ చెడిపోయి జరిగిన విద్యుదాఘాతంతో జీవాలు ఆనుకున్న ఇనుపజాలిలో కరెంట్ సరఫరా కావడంతో షాక్‌కు గురైనట్లు తెలిపాడు. దీంతో రూ. 90 వేల విలువైన మూడు మేకలు, మూడు గొర్రెలు, రెండు కాపలా కుక్కలు మృతి చెందినట్లు భీంసింగ్ తెలిపారు.

తెలుగు భాషను కాపాడుకుందాం

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 7 : అమ్మ లాంటి తెలుగు భాషను కాపాడుకుందామని కొలుగూరి వెంకట రాజేశ్వర్‌రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్కపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు భాష పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమకుమారి, జ్యోతి రాణి మాట్లాడారు. ఎంతవో కృష్ణహరి, ఫౌండేషన్ కార్యదర్శి మధుసూదన్, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వెలమ సంక్షేమ మండలి నాయకులు

ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దుచేయాలి

జిల్లా వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 7: వెలమ సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యేను ప్రభుత్వం వెంటనే పదవిని రద్దు చేయాలని జిల్లా వెలమ సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిరిసిల్ల లోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్‌తో పాటు అన్ని వర్గాలను కలుపుకుని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. పాపారావు, కిరణ్‌రావు, అనీల్‌రావు, వెంకట్‌రావు, శ్రీనివాసరావు, రాఘవేందర్‌రావు, సూర్యప్రకాష్‌రావు, రామ్మోహన్ రావు, శ్రీనాథ్‌రావు, వేంకటేశ్వర్‌రావు, మోహన్‌రావు, ఉమాపతిరావు, నాగేశ్వర్‌రావు, సాయికుమార్‌రావు పాల్గొన్నారు.

జనాభా దామాషా ప్రకారం.. రిజర్వేషన్లు కల్పించాలి

కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న పర్శహన్మాండ్లు

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 7: జనాబా దామాషా ప్రకారం.. స్థానిక సంస్థల్లో బీసీలకు రాజకీయంగా 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కరీంనగర్‌లోని కలెక్టరేట్‌లో నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బీ వేంకటేశ్వర్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిరిసిల్లలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల న్యాయబద్ధమైన సమస్యలపై అధ్యయనం చేసి అమలుకు సిఫారసు చేయాలన్నారు. విద్య, ఉద్యోగాలలో బిసి రిజర్వేషన్లు 27శాతం నుండి 42శాతానికి పెంచాలన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేశంయాదవ్, పట్టణాధ్యక్షుడు తడుక కమలాకర్, నాయకులు కందుకూరి రామాగౌడ్, బచ్చు ప్రసాద్, తిరుపతి, విజయ్, చిందం శ్రీధర్ తదితరులున్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ముస్తాబాద్ స్టేషన్‌కు తరలించిన విద్యార్థి నాయకులు

ముస్తాబాద్, డిసెంబర్ 7 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ఎండీ నవాజ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులతో కలిసి మాట్లాడారు. బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుమేరకు గురుకులాల బాట పట్టిన విద్యార్థి నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. మండలకేంద్రంలో గురుకులాన్ని సందర్శించడానికి వెళ్తున్న విద్యార్థి నాయకులను ముందస్తుస్టేషన్‌కు తరలించడాన్ని ఖండించారు. ఇటీవల గురుకులాల్లో వివిధ కారణాలతో మరణిస్తున్న విద్యార్థులు, వసతులు, విద్యార్థులకు పెడుతున్న భోజనాల విషయంపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వెళ్లే నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నాడు. సమస్యలు ఎత్తి చూపె వారిపై పోలీసు కేసులు పట్టడం స్టేషన్లకు తరలించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు ఎండీ నవాజ్, పట్టణ అధ్యక్షుడు ప్రశాంత్, మెంగని దినేశ్, గుణశేఖర్, ఆనంద్, మహేశ్, రాజు, నవీన్, అనిల్ పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థినికి అభినందన

కలెక్టరేట్, డిసెంబర్ 7: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన వారోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి హ్యాండ్లూం ఆవశ్యకత, చేనేత కార్మికుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జడ్పీహెచ్ఎస్ పెద్ద లింగాపూర్‌కు చెందిన 10 తరగతి విద్యార్థి బీ హారిక జిల్లా స్థాయి ద్వితీయ స్థానం సాధించింది. కాగా, శనివారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో వ్యాసరచన పోటీలో జిల్లాస్థాయి విజేతగా నిలిచిన హారికకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి శాసనసభ్యుడు మేడి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమక్షంలో జ్ఞాపికను అందజేశారు. ఈ జ్ఞాపిక పెద్ద లింగాపూర్ పాఠశాలకు రావడంపై పాఠశాల హెచ్ఎం బోయిని తిరుపతి, ఉపాధ్యాయులు హారికను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతమైన స్థానాలను సాధించి ఊరికి, పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, డిసెంబర్ 7: మహిళా శిశు సంక్షేమ శాఖ రాజన్నసిరిసిల్ల జిల్లాలో అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ